“సూర్యుడు ఉదయించే దినములలో ఉత్తమమైన దినము ‘శుక్రవారము’

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “సూర్యుడు ఉదయించే దినములలో ఉత్తమమైన దినము ‘శుక్రవారము’. శుక్రవారమునాడే ఆదం అలైహిస్సలాం సృష్టించబడినారు; శుక్రవారమునాడే ఆయన స్వర్గములో ప్రవేశింపజేయబడినారు, శుక్రవారమునాడే ఆయన దాని నుండి బయటకు తీయబడినారు; మరియు శుక్రవారమునాడు తప్ప ప్రళయ ఘడియ స్థాపించబడదు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

సూర్యుడు ఉదయించే దినములలో అత్యంత ఉత్తమమైన దినము శుక్రవారము అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు. శుక్రవారము యొక్క ప్రత్యేకతలలో ఇవి కొన్ని: శుక్రవారము నాడు అల్లాహ్ ఆదం అలైహిస్సలాం ను సృష్ఠించినాడు; శుక్రవారం నాడే ఆయనను స్వర్గములో ప్రవేశింపజేసి నాడు; శుక్రవారము నాడే ఆయనను స్వర్గము నుండి బయటకు తీసి భూమి పైకి పంపినాడు; మరియు శుక్రవారమునాడు తప్ప ప్రళయ ఘడియ స్థాపించబడదు.

http://www.sunnah.global/hadeeth/te/show/3711